నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**ఆసియా కప్ విజేత శ్రీలంక**

మహిళల ఆసియా కప్ క్రికెట్ పోటీలో శ్రీలంక జట్టు విజేతగా నిలిచింది. దంబుల్లా (శ్రీలంక)లో జూలై 28న జరిగిన ఫైనల్లో 20 ఓవర్లలో భారత్ 6 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. శ్రీలంక 18.4 ఓవర్లలో 166 పరుగులు చేసి గెలిచింది. శ్రీలంక బ్యాటర్ హర్షిత ఫైనల్లో 51 బంతుల్లో 69 పరుగులతో నాటౌట్‌గా నిలిచి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచింది. శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టుకు 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్' లభించింది.

nipuna
Every Wednesday Free Supplement
13 నవంబర్ 2024
పేజీలు 8

# ప్రపంచంలో అత్యధికంగా సల్ఫర్ డై ఆక్సైడ్‌ను విడుదల చేస్తున్న దేశం?

## పర్యావరణ రసాయన శాస్త్రం

**1. కింది వాటిలో కాలుష్యకాలను గుర్తించండి?**
ఎ. Hg బి. CO
సి. $CO_2$ డి. $SO_2$
1) ఎ, బి 2) బి, సి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**2. కింది వాటిలో ప్రాథమిక కాలుష్యకాలను గుర్తించండి?**
ఎ. DOT బి. Hg
సి. ప్లాస్టిక్ డి. $CO_2$, $SO_2$
1) ఎ, బి 2) ఎ, బి, డి
3) ఎ, డి 4) ఎ, బి, సి, డి

**3. కొన్ని పదార్థాల గాఢతలు ఆరంభ అవధి విలువను దాటినప్పుడు మాత్రమే కాలుష్య కాలుగా పని చేస్తాయి. ఇలాంటి వాటిని ఏమంటారు?**
1) పరిమాణాత్మక కాలుష్యకాలు
2) గుణాత్మక కాలుష్యకాలు
3) ద్వితీయ కాలుష్యకాలు
4) ప్రాథమిక కాలుష్యకాలు

**4. జీవక్షయం చెందని కాలుష్యకాలను గుర్తించండి?**
ఎ. ప్లాస్టిక్ బి. క్రిమిసంహారకాలు
సి. ఫినాల్స్ డి. అణు వ్యర్థాలు
1) ఎ 2) ఎ, బి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**5. జతపర్చండి?**

| | |
|---|---|
| 1. మిస్ట్ | ఎ. పొగ, ఫాగ్ |
| 2. స్మాగ్ | బి. దుమ్ము, పొగ ఇతర పొడి రేణువులు, వాతావరణంలో ఉండటం వల్ల ఆకాశం నిర్మలంగా లేకపోవడం |
| 3. హేజ్ | సి. ద్రవ బిందువులు లేదా రేణువు, వాయువుల మిశ్రమం |
| 4. ఏరోసాల్ | డి. చిన్న చిన్న నీటి బిందువులు గాలిలో తేలియాడటం |

1) 1-డి, 2-ఎ, 3-బి, 4-సి 2) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
3) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ 4) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

**6. కింది వాటిలో కార్బన్ మోనాక్సైడ్‌కు సంబంధించి సరైనదాన్ని గుర్తించండి?**
ఎ. నాడీ సమాచార రవాణాలో న్యూరోట్రాన్స్‌మిట్టర్ లాగా పని చేస్తుంది
బి. వాహన ఉద్గారాల నుంచి అత్యధిక స్థాయిలో విడుదలవుతుంది, దీని జీవిత కాలం 3 సంవత్సరాలు
సి. ఇది కొడవలి కణ రక్తహీనత వ్యాధి చికిత్సలో సహాయపడుతుంది
డి. వాయు కాలుష్యకాల్లో ఇది 50 శాతం ఉండి ప్రమాదకర కాలుష్యకంగా పరిగణించబడుతుంది
1) ఎ, బి, డి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**7. సల్ఫర్ డై ఆక్సైడ్ విడుదలవడానికి కారణాలను గుర్తించండి?**
1) థర్మల్ పవర్ స్టేషన్స్ నుంచి
2) నూనె శుద్ధి కర్మాగాల నుంచి
3) లోహ ప్రగలనం నుంచి 4) పైవన్నీ

**8. అమెరికాలోని మేరీల్యాండ్ విశ్వవిద్యాలయ పరిశోధకుల అధ్యయనం ప్రకారం ప్రస్తుతం ప్రపంచంలో అత్యధికంగా $SO_2$ను విడుదల చేస్తున్న దేశం ఏది?**
1) అమెరికా 2) చైనా
3) భారతదేశం 4) జపాన్

**9. ఏ మొక్కలు సల్ఫర్ డై ఆక్సైడ్ కాలుష్యానికి సూచికలుగా పని చేస్తాయి?**
1) లైకెన్స్ 2) అజాడిరక్త ఇండికా
3) హైడ్రాంజియా 4) పెటూనియం

**10. ఏ రేణువుల వల్ల డిమెన్షియా కలుగుతుందని అమెరికా శాస్త్రవేత్తలు తెలిపారు?**
1) పీఎం 2.5 2) పీఎం 5
3) పీఎం 10 4) పీఎం 64



**11. ప్రకృతిలో సహజసిద్ధంగా ఉండక మానవ కార్యకలాపాల ద్వారా పర్యావరణంలోకి చేర్చబడి, దాని అనుసంఘటనను ప్రభావితం చేసే పదార్థాన్ని ఏమంటారు?**
1) మలినం 2) గ్రాహకం
3) సింక్ 4) ఏదీకాదు

**12. కాలుష్యం ద్వారా దుష్ప్రభావానికి గురయ్యే మాధ్యమాన్ని ఏమంటారు?**
1) మలినం 2) గ్రాహకం
3) సింక్ 4) ఏదీకాదు

**13. చాలాకాలం నిలిచి ఉండే కాలుష్యాన్ని తనలో నిలుపుకొని దానిలో అన్యోన్య చర్య జరిపే మాధ్యమాన్ని ఏమంటారు?**
1) సింక్ 2) మలినం
3) గ్రాహకం 4) ఏదీకాదు

**14. కలుషిత నీటిలో కరిగి ఉన్న కర్బన రసాయన పదార్థాలను ఆక్సీకరణం చెందించడానికి అవసరమయ్యే ఆక్సిజన్ పరిమాణాన్ని ఏమంటారు?**
1) రసాయనిక ఆక్సిజన్ అవసరం (COD)
2) జీవరసాయనిక ఆక్సిజన్ అవసరం (BOD)
3) 1, 2 4) ఏదీకాదు

**15. నీటిలో ఉండే కొన్ని ప్రత్యేక సూక్ష్మజీవులు $20^0$ C వద్ద ఐదురోజుల కాలవ్యవధిలో ఉపయోగించుకునే ఆక్సిజన్ పరిమాణాన్ని ఏమంటారు?**
1) రసాయనిక ఆక్సిజన్ అవసరం (COD)
2) జీవ రసాయన ఆక్సిజన్ అవసరం (BOD)
3) 1, 2 4) ఏదీకాదు

**16. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి?**
ఎ. వాతావరణ కార్బన్ డై ఆక్సైడ్‌కు మహాసముద్రాలు సింక్‌లుగా ఉంటాయి
బి. శుద్ధ నీటి BOD విలువ 5 పీపీఎం
సి. పురపాలక మురుగునీటి BOD విలువ 100-4000 పీపీఎం
డి. 17 పీపీఎం కంటే ఎక్కువ BOD విలువ గరిష్ఠ కాలుష్యాన్ని తెలుపుతుంది
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**17. సముద్ర మట్టం నుంచి 10 కి.మీ ఎత్తు వరకు ఏది వ్యాప్తి చెంది ఉంది?**
1) ట్రోపో ఆవరణం 2) స్ట్రాటో ఆవరణం
3) మీసో ఆవరణం 4) అయనో ఆవరణం

**గ్రూప్స్ ప్రత్యేకం**
**సైన్స్**

**18. కింది వాటిలో సరైనదాన్ని గుర్తించండి?**
ఎ. ట్రోపో ఆవరణానికి పై భాగంలో స్ట్రాటో ఆవరణ ఉంది
బి. ట్రోపో ఆవరణం సముద్ర మట్టం నుంచి 10-50 కి.మీ ఎత్తులో ఉంటుంది
సి. ట్రోపో ఆవరణంలో అధిక పరిమాణంలో నీటి ఆవిరి, మేఘాలు ఉంటాయి
డి. స్ట్రాటో ఆవరణంలో డై నైట్రోజన్, డై ఆక్సిజన్, ఓజోన్ వాయువులు, స్వల్ప పరిమాణంలో నీటి ఆవిరి ఉంటాయి
1) ఎ, బి 2) ఎ, సి, డి
3) ఎ, డి 4) ఎ, బి, డి

**19. ఓజోన్ పొర దేనిలో ఉంటుంది?**
1) ట్రోపో ఆవరణం 2) స్ట్రాటో ఆవరణం
3) మీసో ఆవరణం 4) అయనో ఆవరణం

**20. సూర్యుని నుంచి వెలువడే హానికరమైన అతినీలలోహిత కిరణాల్లో 99.5 శాతం కిరణాలు భూ ఉపరితలాన్ని చేరకుండా ఏది అడ్డుకుంటుంది?**
1) ట్రోపో ఆవరణం 2) స్ట్రాటో ఆవరణం
3) మీసో ఆవరణం 4) అయనో ఆవరణం

**21. ట్రోపో ఆవరణ కాలుష్యానికి కారణమైన వాయు స్థితి గాలి కాలుష్యాలను గుర్తించండి?**
ఎ. సల్ఫర్, నైట్రోజన్, కార్బన్ ఆక్సైడ్‌లు
బి. హైడ్రోజన్ సల్ఫైడ్
సి. హైడ్రో కార్బన్‌లు, ఓజోన్
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**22. ట్రోపో ఆవరణ కాలుష్యానికి కారణమైన కణస్థితి కాలుష్యాలను గుర్తించండి?**
ఎ. దుమ్ము బి. పలచని పొగ మంచు
సి. ధూమాలు డి. పొగ, స్మాగ్
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

**23. కింది వాటిలో సల్ఫర్ డై ఆక్సైడ్ కలుగజేసే ప్రభావాన్ని గుర్తించండి?**
ఎ. మానవుల్లో ఉబ్బసం, బ్రాంకైటిస్, వాయుగోళాల వాపు కలుగజేస్తుంది
బి. కళ్ల వెంట నీరు కారడం, కళ్లు ఎర్రబడటం జరుగుతుంది
సి. పూల మొగ్గలు గట్టిపడి చివరగా మొక్క నుంచి రాలిపోవడానికి కారణమవుతుంది
1) ఎ 2) ఎ, బి
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**24. రద్దీగా ఉండే ప్రయాణ స్థలాల్లో, జనంతో కిక్కిరిసి ఉండే ప్రదేశాల్లో ప్రకోపం కలిగించే ఎరుపు మసకతనానికి కారణమైనదాన్ని గుర్తించండి?**
1) సల్ఫర్ డై ఆక్సైడ్ 2) కార్బన్ డై ఆక్సైడ్
3) నైట్రోజన్ ఆక్సైడ్‌లు 4) పైవన్నీ

**25. మొక్కల ఆకులను పాడు చేసి, కిరణజన్య సంయోగక్రియ రేటును తగ్గించేది?**
1) సల్ఫర్ డై ఆక్సైడ్
2) నైట్రోజన్ డై ఆక్సైడ్
3) కార్బన్ మోనాక్సైడ్
4) కార్బన్ డై ఆక్సైడ్

**26. కింది వాటిలో నైట్రోజన్ డై ఆక్సైడ్ కలుగజేసే ప్రభావాన్ని గుర్తించండి?**
ఎ. ఊపిరితిత్తుల ప్రకోపానికి కారణమై, చిన్నపిల్లల్లో ప్రగాఢ శ్వాసకోశ వ్యాధిని కలుగజేస్తుంది
బి. జీవ కణజాలాలకు విషపూరితంగా ఉంటుంది
సి. చాలా రకాల వస్త్ర నారలకు, లోహాలకు హానికరంగా ఉంటుంది
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**27. కార్బన్ మోనాక్సైడ్ విడుదలకు కారణమైన వాటిని గుర్తించండి?**
ఎ. కార్బన్ అసంపూర్ణ దహన చర్యకు గురైనపుడు
బి. ఆటోమొబైల్‌ల నుంచి
సి. బొగ్గు, వంట చెరకు, పెట్రోల్ అసంపూర్ణ దహన చర్య వల్ల
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**28. కార్బన్ మోనాక్సైడ్ రక్తంలోని హీమోగ్లోబిన్‌తో జరిపే చర్యల్లో సరైనదాన్ని గుర్తించండి?**
ఎ. ఇది రక్తంలోని హీమోగ్లోబిన్‌తో బంధించబడి కార్బాక్సీ హీమోగ్లోబిన్‌ను ఏర్పరుస్తుంది
బి. కార్బాక్సీ హీమోగ్లోబిన్, ఆక్సీహీమోగ్లోబిన్ కంటే 300 రెట్లు స్థిరమైనది
సి. కార్బాక్సీ హీమోగ్లోబిన్ గాఢత 3-4 శాతానికి చేరిన పరిస్థితుల్లో రక్తం ఆక్సిజన్ రవాణా సామర్థ్యం విపరీతంగా తగ్గిపోతుంది
1) ఎ 2) ఎ, బి
3) బి, సి 4) ఎ, బి, సి

**29. వాక్యం-1: పొగ తాగే అలవాటు గల గర్భిణుల్లో రక్తంలో కార్బన్ మోనాక్సైడ్ స్థాయి పెరిగితే నెలలు నిండకుండానే కాన్పునకు గురవడం జరుగుతుంది**
**వాక్యం-2: ఇలాంటి స్త్రీలల్లో కార్బన్ మోనాక్సైడ్ స్థాయి పెరిగి గర్భస్రావం జరగడం, వారు అంగవైకల్యం ఉన్న శిశువులకు జన్మనివ్వడం కూడా జరుగుతుంది**
1) వాక్యం-1 సరైనది
2) వాక్యం-2 సరైనది
3) వాక్యం- 1, 2 సరైనవి
4) రెండూ సరికావు

**30. కార్బన్ డై ఆక్సైడ్ విడుదలకు సంబంధించి సరైన వాక్యాన్ని గుర్తించండి?**
1) శ్వాసక్రియ ద్వారా, శక్తి కోసం శిలాజ జాతి ఇంధనాలను మండించినపుడు
2) సిమెంట్ తయారీలో, సున్నపురాయి విఘటనం చెందినపుడు
3) అగ్నిపర్వతాలు బద్దలైనపుడు
4) పైవన్నీ

**31. కింది వాటిలో కార్బన్ డై ఆక్సైడ్ సంబంధిత సరైన వాక్యాన్ని గుర్తించండి?**
ఎ. ఇది ట్రోపో ఆవరణానికి మాత్రమే పరిమితం
బి. వాతావరణంలో సాధారణంగా 0.03 ఘన పరిమాణ శాతంగా ఉంటుంది
సి. గాలిలో అధికంగా ఉండే కార్బన్ డై ఆక్సైడ్ పచ్చని మొక్కల ద్వారా తొలగించబడుతుంది. దీని వల్ల వాతావరణంలో సరైన స్థాయిలో కార్బన్ డై ఆక్సైడ్ ఉంటుంది
డి. పచ్చని మొక్కలకు కిరణజన్య సంయోగక్రియ నిమిత్తం కార్బన్ డై ఆక్సైడ్ కావాలి. ఇవి ఈ చర్యల్లో ఆక్సిజన్ ఉద్గారిస్తాయి
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

**32. అసర్షన్ (ఎ): గాలిలో పెరిగిన కార్బన్ డై ఆక్సైడ్ ($CO_2$) కారణంగా భూగోళం వేడెక్కడం, వాతావరణ సమతుల్యత లోపిస్తుంది**
**కారణం (ఆర్): అడవులను నరికివేయడం, శిలాజ జాతి ఇంధనాలను మండించడం ద్వారా వాతావరణంలో $CO_2$ స్థాయి పెరుగుతుంది**
1) ఏ సరైనది, ఆర్ సరికాదు
2) ఏ సరికాదు, ఆర్ సరైనది
3) ఏ, ఆర్ సరైనవి. ఆర్ ఏ కు సరైన వివరణ కాదు
4) ఏ, ఆర్ సరైనవి. ఆర్ ఏ కు సరైన వివరణ

**33. కింది వాటిలో గ్రీన్‌హౌస్ వాయువులను గుర్తించండి?**
ఎ. కార్బన్ డై ఆక్సైడ్ బి. మీథేన్
సి. నీటి ఆవిరి
డి. నైట్రస్ ఆక్సైడ్, క్లోరోఫ్లోరో కార్బన్‌లు
1) ఎ, బి 2) ఎ, బి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**34. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి?**
1) వృక్ష సంబంధ పదార్థాలు మండినపుడు, జీర్ణక్రియకు లోబడినపుడు లేదా కుళ్లినపుడు మీథేన్ ఏర్పడుతుంది
2) వరి పంట పొలాలు, బొగ్గు గనులు, కుళ్లిన చెత్తాచెదారం కుప్పలు, శిలాజ జాతి ఇంధనాల నుంచి అధిక పరిమాణంలో మీథేన్ విడుదలవుతుంది
3) రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు కంప్రెషర్లలో వాడే క్లోరోఫ్లోరో కార్బన్‌లు ఓజోన్ పొరను పాడు చేస్తాయి 4) పైవన్నీ

**35. వాక్యం-1: భూగోళం వేడెక్కడం వల్ల పోలార్ ప్రదేశాల్లోని మంచు శిఖరాలు కరిగిపోవడం, పల్లపు ప్రాంతాలు వరదలకు గురికావడం జరుగుతుంది**
**వాక్యం-2: భూగోళం ఉష్ణోగ్రత పెరుగుదల మూలంగా డెంగీ, మలేరియా, ఎల్లో జ్వరం, నిద్రావస్థ వంటి అంటువ్యాధులు వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది**
1) వాక్యం-1 సరైనది
2) వాక్యం-2 సరైనది
3) వాక్యం-1, 2 సరైనవి
4) వాక్యం-1, 2 సరికావు

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-4, | 2-4, | 3-1, | 4-4, | 5-1, |
| 6-4, | 7-4, | 8-3, | 9-1, | 10-1, |
| 11-1, | 12-2, | 13-1, | 14-1, | 15-2, |
| 16-4, | 17-1, | 18-2, | 19-2, | 20-2, |
| 21-4, | 22-4, | 23-3, | 24-3, | 25-2, |
| 26-4, | 27-3, | 28-4, | 29-3, | 30-4, |
| 31-4, | 32-4, | 33-4, | 34-4, | 35-3, |

అల్లం సాయికృష్ణ
విన్నర్స్ పబ్లికేషన్స్
9490140420

